



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

# ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శుక్రవారం 27 జూన్ 2025 పేజీలు 05


## తిర్యాణి మండల అడవుల్లో
# రెండు పులులు..?


2లో


2లో

# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు
## అర్హత గల ప్రతి లబ్దిరుడికి అందించాలి

❖ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలి ❖ ప్రభుత్వ పథకాలను అమలు చేసే బాధ్యత అధికారులదే ❖ గ్రామసభలలో సేకరించిన లబ్దిదారుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి ❖ భూసమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం ❖ భూ భారతి చట్టాన్ని పక్బందిగా అమలు చేయాలి ❖ రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖలు మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు

# ప్రభుత్వ బడుల పైన
## కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు

- తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్.- బిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్



**బెల్లంపల్లి, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:** బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, వేమనపల్లి మండల అధ్యక్షులు కొలి వేణు మాధవ్ నేతృత్వంలో గురువారం రోజున వేమనపల్లి మండలంలోని నీల్వాయి, గొర్లపల్లిలో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో నిర్వహించిన బడి - బాట కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండల కేంద్రంలో పలు ప్రభుత్వ అండ్ ప్రైవేట్ పాఠశాలను సందర్శించిన అనంతరం పలు సమస్యలను తెలుసుకున్న బిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యంగా లేదు, మెత్తమెత్తగా ఉంది, అన్నం సరిగా లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా పాఠశాలలో సరిపడా బాత్రూమ్స్, టాయిలెట్స్ లేవు. నీల్వాయి హై స్కూల్ పాఠశాలలో 177 మంది విద్యార్థులకు గాను అసలు సరిగా పని చేయని బాత్రూంలు వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అక్కడ త్రాగడానికి ఫిల్టర్ వాటర్ కూడా లేకపోవడం వల్ల పక్కనున్న టెంపుల్‌కి పోయి తాగడం బాధాకరమని అన్నారు. ( మిగితా..2లో )

## ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షేటిపేట్ ,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో నిర్మితమవుతున్న 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్యరంగ అభివృద్ధి దిశగా చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ క్రమంలో లక్షెట్టిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా స్థానిక ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ కి చిక్కిన మున్సిపల్ అధికారి

**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలోఏసీబీ దాడులు సంచలనం రేపాయి. అకౌంట్స్ అధికారి రాజ్ కుమార్ కాంట్రాక్టర్ నుండి లంచం డిమాండ్ చేయగా కంప్యూటర్ ఆపరేటర్ రవికుమార్ ద్వారా లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విచారణ పూర్తి చేసిన అనంతరం ఏసీబీ డి.ఎస్.పి మధు




వివరాలను వెల్లడించారు. పట్టణంలో చేసిన రోడ్డు పనులకు సంబంధించిన బిల్లు చెక్కులు ఇవ్వాలంటే 20వేల రూపాయలు డిమాండ్ చేయగా బాధితుడు బతిమిలాడితే 5000 తగ్గించి 15 వేలకు లంచం ఒప్పుకున్నారని తెలిపారు. పెండింగ్ బిల్లు ఇవ్వాలని కోరితే దానికి లంచం డిమాండ్ చేశారని, ఐదు శాతం లంచం డిమాండ్ చేసినట్లుగా పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు దాడులు జరిపి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామన్నారు. పట్టుబడిన ఇద్దరిని కరీంనగర్ ఏసిబి కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు.

## విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**కడెం, సూర్య మేజర్ న్యూస్ :**


విద్యార్థులు,ప్రజలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కడెం ఏఎస్సై మాన్సింగ్ సూచించారు. గురువారం కడెం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి యాంటీ డ్రగ్స్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. గాంజా, గుట్కా, డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, పోలీసులు జక్మల్, వంశీ, విశాల్,రాజేష్,రమేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ప్రజలకు హెచ్చరిక

- భారీ వర్షాలకు వాగులు వంకలు దాటకూడదు
- పంచాయతీ కార్యదర్శి సూర్య ప్రకాష్

**సిరికొండ, సూర్య మేజర్ న్యూస్**




గత రెండు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి సందర్భంగా మండల కేంద్రంతో పాటు రాంపూర్ బి తదితరల గ్రామాలకు వెళ్లే మార్గం మధ్యలో చిక్మన్ వాగు వర్షాలకు వరద నీరు రావడంతో గురువారం సిరికొండ సెక్రటరీ సూర్య ప్రకాష్ బోర్డు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు భారీ వర్షాలకు వాగులు వంకలు దాటకూడదు భారీ వరదల నీళ్లు పెరుగుతుందని ప్రజలకు హెచ్చరిక ఇచ్చారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కర్బారి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

సూర్య www.suryaa.com
శుక్రవారం 27 జూన్ 2025

# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హత గల ప్రతి లబ్దిదారుడికి అందించాలి

**- అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి- ప్రభుత్వ పథకాలను అమలు చేసే బాధ్యత అధికారులదే- గ్రామసభలలో సేకరించిన లబ్దిదారుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి- భూసమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం - భూ భారతి చట్టాన్ని పక్బందిగా అమలు చేయాలి- రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖలు మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** అర్హత గల ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలని రాష్ట్ర అబ్కార్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి సమావేశంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద, పార్లమెంట్ సభ్యులు నగేష్, మంచిర్యాల, కొమురం భీం అసిఫాబాద్, అదిలాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, వెంకటేష్ ద్యోతే, రాజర్షి షా, అభిలాష అభిలాష అబినవ్, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు కోవ లక్ష్మి, గడ్డం వినోద్, పాయల్ శంకర్, మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్, అనిల్ జాదవ్, రామారావు పటేల్, హరీష్ బాబులతో కలిసి జిల్లా అధికారులతో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని, అర్హత గల ప్రతి లబ్దిదారుడికి అందించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అమలు చేసే బాధ్యత అధికారులదేనని, ఎలాంటి జాప్యం లేకుండా పథకాలు అమలు చేయడంలో సమన్వయంతో పని చేయాలని, గ్రామసభలలో సేకరించిన లబ్దిదారుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.రాష్ట్రంలో నెలకొన్న భూసమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు నేపడుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో అధికారులు బాధ్యతగా విధులు నిర్వహిస్తూ నిర్ణీత సమయంలోగా పథరాలను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం రైతుభరోసా పథనం ద్వారా 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను అర్హత గల రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, వానకాలం పంట సాగుకు పెట్టుబడి సాయం అందించిందని తెలిపారు. ఋణమాఫీ పథకం ద్వారా 2 లక్షల రూపాయల లోపు రుణం గల రైతులకు 21 వేలకోట్ల రూపాయలు మాఫీ చేసిందని, ప్రతి గ్రామాన్ని జిల్లా కేంద్రానికి అనుసంధానించేలా రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి లబ్దిబారుడికి అందించే విధంగా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు.

రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి




బాటలో నడిపించేందుకు అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయుటకు, అధికారులు నిబద్ధతతో వ్యవహరించాలని తెలిపారు. గృహజ్యోతి పథకంలో అర్హులైన లబ్దిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథరం పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యలలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్ ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందించడంతో పాటు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు.




జిల్లా నలెక్టర్ కుమార్ దీవర్ మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాకు మంజూరైన 10 వేల 106 ఇందిరమ్మ ఇండ్లలో 3 వేల 356 ఇండ్లకు బేస్మెంట్ మార్కింగ్ చేయడం జరిగిందని, 456 ఇండ్లకు సంబంధించిన బేస్మెంట్ స్థాయి బిల్లులు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని, ఓరియంట్ సిమెంట్ యాజమాన్యంతో మాట్లాడి సిమెంట్ రాయితీతో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో 2 లక్షల 53 వేల 844 రేషన్ కార్డులను 3 నెలలకు సరిపడా రేషన్ సన్నబియ్యంను అందించడం జరుగుతుందని, నూతన రేషన్ కార్డుల కొరకు అందిన 7 వేల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని. త్వరగా అర్హులకు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 1 లక్షా 42 వేల 500 లబ్దిదారులకు 500 రూపాయలకే గ్యాస్ అందించడంతో పాటు దాదాపు లక్షా 53 వేల మంది లబ్దిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు జిల్లాలో చేస్తున్న వ్యవసాయ సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిందని,పంట సాగులో అధిక దిగుబడి సాధించే విధంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయం, వినియోగాన్ని నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూభారతి చట్టం అమలులో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని పైలెట్ మండలంగా ఎంపిక చేసి నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 2 వేల 148 దరఖాస్తులు వచ్చాయని, సాదాబైనామా సంబంధిత దరఖాస్తులను మినహా మిగతా దరఖాస్తులను దాదాపు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. వానాకాలం పంటకు పెట్టుబడి సాయాన్ని అందిస్తూ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా పథరంలో భాగంగా జిల్లాలోని 1 లక్షా 52 వేల 442 మంది రైతుల ఖాతాలలో 198 కోట్ల 6 లక్షల 37 వేల 377 రూపాయలు జమ చేయడం ఇరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తలమడుగు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రులు

**తలమడుగు జూన్ 26 సూర్య మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని రూ.1 కోటి 56 లక్షల తో నూతన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించడం జరిగింది దాని ప్రారంభోత్సవ కార్యక్రమానికి గురువారం రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు గడ్డం వివేక్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడతులు మండలానికి సమందించిన పలుసమాస్యాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అదేవిధంగా ఎంతో మంచిగ కట్టించిన ఈ ఆస్పత్రికి ప్రహరీ గోడ గట్టించాలని కోరారు.అదే విదంగా లోలేవల్ బ్రిడ్జీలను కట్టించాలని కోరారు.మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సమస్యలను త్వరలో తీరుస్తానని తెలిపారు. కని ప్రతి ఒక్కరూ ఖర్చులు తగ్గించుకొని ప్రభుత్వ పాఠశాలలో మి పిల్లను చేర్చాలని సూచించారు.ఈ ప్రభుత్వ ఆసుపత్రులను ప్రజలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతామని ప్రతి పేదోడికి ఉచిత వైద్యం అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రతి ఇంటికి ఉచిత కరెంటు రైతులకు రుణమాఫీ రైతు భరోసా చేయడం జరిగిందని మరెన్నో సేవా కార్యక్రమాలు ప్రభుత్వం చేస్తూనే ఉందని ఇక ముందు కూడా రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుందని అన్నారు ప్రజలందరూ కూడా ఈ ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నారని వెల్లడించారు. మంత్రులను తలమడుగు మండల కాంగ్రెస్ శాఖ ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. అనంతరం నాయకులు ప్రజాప్రతినిధులు మంత్రులకు శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షి షా,ఎంపీ గోడం నాగేష్,ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్,బొజ్జ పటేల్,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, ఎమ్మెల్సీ దండే విటల్, మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, తదితరులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## తిర్యాణి మండల అడవుల్లో
# రెండు పులులు.?

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండల అడవుల్లో ఒక ఆడ,మగ పులులు సంచరిస్తున్నాయని



పుకార్లు షికారులు అందుకున్నాయి? మండలంలో నిన్న తిర్యానీ రేంజ్ పరిధిలోని కైరిగూడ ఊపరితల గని పరిసరాలలో గల చోపిడి అడవి ప్రాంతంలో పులికి సంబంధించిన పాదముద్రలను అడవి శాఖ సిబ్బంది కనుగొని పులి రెబ్బన రేంజ్ పరిధిలో సంచరిస్తుందని 11/12 అడుగుల గల ఆడపులికి సంబంధించిన పాదముద్రలను కనుగొనడం జరిగిందని తెలిపారు. అయితే గురువారం ఉదయం మండలంలోని అమీన్ గూడ గ్రామ శివారులో మేతకు వెళ్లిన ఆవుపై పులి దాడి చేసి చంపిందిని,అమీన్ గూడ గ్రామానికి చెందిన ముతా ఎల్లయ్య అనే రైతుకు చెందిన ఆవు బుధవారం అటవీ శివారులో మేతకు వెళ్లగా సాయంత్రం తిరిగి ఇంటికి ఆవు రాకపోవడంతో ఉదయం ఆవు కోసం గాలించగా.. ఓ చోట మృతి చెంది కనిపించిందిని దీంతో స్థానికులు తిర్యాణి అటవీ అధికారులకు సమాచారం అందించారు. అడవి శాఖ సిబ్బంది వెళ్లి పరిశీలించారు. ఆవు పులి దాడిలో చనిపోయిందా, లేదా అనేది ఇంకా అటవి అధికారులు నిర్ధారించలేదు. ఆ వివరాలను కనుక్కోవడానికి అడవి శాఖ అధికారులు ఆవు మృతి చెందిన ప్రాంతంలో కెమెరాలను ఏర్పాటు చేశారు. ఆవు పులి దాడిలోనే చనిపోయిందా మరే ఇంకా ఏ జంతువు అయినా ఆవుపై దాడి చేసిందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తిర్యాని అడవి శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఇదిలా ఉండగా తిర్యాణి మండలంలోని అడవి ప్రాంతంలో ఆడ,మగ పులులు సంచరిస్తున్నాయని పుకార్లు మొదలయ్యాయి. నిన్నటి రోజున అడవి శాఖ అధికారులు అధికారులు ఆడ పులికి సంబంధించిన పాదముద్రలను కనుగొనడం జరిగిందని అమీన్ గూడా గ్రామ శివారులో ఆవు పై దాడి చేసిన పులి మగ పులని పుకార్లు షికార్లు అందుకున్నాయి. ఇది ఎంతవరకు నిజం అనేది అడవి శాఖ అధికారులు తేల్చాల్సి ఉంది.

# ప్రభుత్వ బడుల పైన
## కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు

**- తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్.**

**- బిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్.**

**మొదటి పేజీ తరువాయి...**

ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రభుత్వ బడులను గాలికి వదిలేసి ఇవాళ కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తుంది కార్పొరేట్ విద్యా మీద ఉన్నంత సోయి ప్రభుత్వ బడులపైన ప్రభుత్వ విద్య పైన లేకపోవడం సిగ్గుచేటు దుర్మార్గం. తక్షణమే ప్రభుత్వ బడులకు మౌలిక సదుపాయాలు నిరంతర విద్యుత్తు మరియు బాత్రూమ్స్ టాయిలెట్స్ మరియు సరిపడా టీచర్లను రిక్రూట్మెంట్ తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే స్కూల్లో విద్యార్థులు దోమలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కనీసం బ్లీచింగ్ చల్లలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అని అన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు ఏదుర్కునే ఇబ్బందులపై ఆరా తీశారు. అలాగే మధ్యాహ్న భోజనం వసతి సౌకర్యాలను పరిశీలించారు. వర్షాకాల నేపథ్యంలో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భోజనం సౌకర్యాన్ని వేడివేడిగా అందించేలా చూడాలని అని అన్నారు. తరగతి గదిలో విద్యార్థులు దోమలతో తీవ్ర ఇబ్బందులు పడటం జరుగుతుందని పాఠశాల పరిసరాలలో బ్లీచింగ్ క్లోరినేషన్ చేయాలని సూచించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయ వసతులు ఏర్పాటు చేసి విద్యార్థులకు అండగా నిలవడం జరిగిందన్నారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అసలు పట్టించు కోవడం లేదు అని మన ఊరు మన బడిలో ఎంపిక అయిన పాఠశాలలో పనులు మధ్యలో నిలిచిపోయాయి అని వాటిని వెంటనే పూర్తి చేయాలి అని బిఆర్ఎస్వి పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముల్కల్ పేట మాజీ సర్పంచ్ బెడ్డల రాజలింగ్, కుబిడే మధు, పవన్, బిఆర్ఎస్వి నాయకులు చెన్నూరు ప్రసాద్, ఎండి సమీర్, శ్రీకాంత్,రవి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారులకు అవగాహన తరగతులు

**శ్రీరాంపూర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:** సింగరేణి గెస్ట్ హౌస్ సిసిసి నందు హ్యూమన్ రిసోర్స్ డిపార్ట్మెంట్ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో గురువారం నాయకత్వ లక్షణాలపై (లీడర్షిప్ క్వాలిటీస్) మాజీ డైరెక్టర్ నైవేలి లిగ్నైట్ కె. మోహన్ రెడ్డి బెల్లంపల్లి రీజియన్ లో ఉన్న సింగరేణి అధికారులకు అవగాహన తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్, బెల్లంపల్లి జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి, హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ జనరల్ మేనేజర్ టి. వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ డైరెక్టర్ నైవేలి లిగ్నైట్ కె. మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్క అధికారి అలవర్చుకొని వారి యొక్క విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఒక సంస్థ అభివృద్ధి చెందాలంటే అధికారులు తప్పనిసరిగా ముందుచూపు నాయకత్వ లక్షణాలు అత్యంత ముఖ్యమైనవని సంస్థ అభివృద్ధికి అధికారుల పాత్ర అమోఘమైనదని సంస్థలో ఒడిదుడుకులు సర్వసాధారణమని వాటిని



అధిగమించడానికి అధికారులు ముందు చూపుతో ముందుకు వెళ్లాలని భవిష్యత్ కార్యాచరణను ముందే ప్రణాళిక వేసుకొని ఉండాలని, అలాగే భారతదేశ అవసరాల దృశ్య గ్రీన్ ఎనర్జీ, గ్లోబలైజేషన్ వంటి అంశములపై ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నూతన సాంకేతిక విధానాన్ని తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్లు మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పించిన కె. మోహన్‌రెడ్డి కి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా ఎస్ ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ, బెల్లంపల్లి ఏరియా ఎస్ ఓ టు జి ఎం రాజమల్లు శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల ప్రాజెక్టు ఆఫీసర్లు, ఏజెంట్లు, అన్ని గనుల విభాగాల అధిపతులు తదితరులు పాల్గొనడం జరుగుతుంది.

### మంత్రాలు, తంత్రాలు తాయిత్తులతో ప్రజలను మోసం చేస్తున్న నకిలీ బాబా అరెస్ట్- ఇచ్చోడా సీఐ బండారి రాజు

**ఆదిలాబాద్,( ఇచ్చోడ),జూన్ 26సూర్య మేజర్ న్యూస్ :**
ప్రజలు బాబాలను నమ్మకుండా చైతన్యంగా వ్యవహరించాలని సిఐ బండారి రాజు అన్నారు సీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఇచ్చోడ మండలం కోకస్మన్నూరు గ్రామానికి చెందిన నిందితుడు షేక్ అహ్మద్ ప్రజల వద్ద తాయెత్తులు కడుతూ వ్యాధులు రోగాలు నయం చేస్తానంటూ బురిడీ కొట్టిస్తున్న సందర్భంలో ఇచ్చోడ పోలీసులు నిందితునిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని



తెలిపారు. ప్రజలందరూ ఎలాంటి అనారోగ్య సమస్యలకైనా ప్రభుత్వ ప్రైవేటు రంగ వైద్యులను సంప్రదించాలని బాబాలను నమ్మడంతో ఎలాంటి ఉపయోగం ఉండదని తెలిపారు. మంత్ర తంత్రాలతో వ్యాధులు నయం కావనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. ఇలాంటి బాబాలు మరే ఏ గ్రామంలో అయినా ప్రజలను మోసం చేస్తున్నట్లు తెలిసిన యెడల జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని వారిపై తగు చర్యలను తీసుకుంటుందని తెలిపారు.

### మంచిర్యాల ఏబీవీపీ జిల్లా కన్వీనర్‌గా అనిల్ కుమార్

**రామకృష్ణాపూర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాష్ట్ర సమావేశాలు ఈనెల 22 నుండి 25 వరకు ఆర్మూర్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాలలో రామకృష్ణాపూర్ ఏబీవీపీ నాయకుడు లావుడియా అనిల్ కుమార్ ను మంచిర్యాల నూతన జిల్లా కన్వీనర్ గా నియమించడం




జరిగింది. అనిల్ కుమార్ 2022 నుండి విద్యార్థి పరిషత్ కార్యకర్తగా ఉంటూ గతంలో మంచిర్యాల నగర కార్యదర్శిగా పనిచేయడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. నా పైన ఉన్న నమ్మకంతో మంచిర్యాల జిల్లా కన్వీనర్ గా నన్ను నియమించడం జరిగిందని విద్యార్థి పరిషత్ ఎదుగుదలకు ఎల్లవేళలా తన వంతు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని నన్ను జిల్లా కన్వీనర్ గా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షులు జానా రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అనిల్ కుమార్ తెలిపారు.

#### ఎదురెదురుగా వస్తున్న లారీలు ఢీ

## ఒకరు మృతి మరొకరికి గాయాలు

**లక్షెట్టిపేట, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:**
మున్సిపాలిలోని ఇటిక్యాల స్టేజి సమీపంలో ఎన్ హెచ్ 63 రోడ్డుపై బుధవారం అర్ధరాత్రి 12.30 గం రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొనడంతో సిమెంట్ లోడ్ ట్యాంకర్ డ్రైవర్ తాళ్లపల్లి శ్రీనివాస్ ( 52)




డ్రైవర్ అక్కడికక్కడే లారీలో ఇరుక్కుని తీవ్ర గాయాలు అయి మృతి చెందాడని ఎస్ఐ గోపతి సురేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు కాసిపేట మండలం పల్లంగుడా గ్రామానికి చెందిన వాడు. తన లారీ దేవపూర్ లో లోడ్ చేసుకొని మహారాష్ట్ర నాందేడ్ వైపుకు వెళ్తుండగా లక్షెట్టిపేట వైపు నుండి మంచిర్యాల వైపు వెళ్తున్న సంతూర్ సబ్బుల లోడ్ తో వెళ్తున్న లారీ ఎదురుగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదంలో రెండు లారీలు నుజ్జు నుజ్జు అయి రోడ్డుపైనే ఉండటంతో బుధవారం రాత్రి సుమారు 3గంటలపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. సీఐ రమణమూర్తి,



ఎస్ ఐ సురేష్ సిబ్బందితో కలిసి రెండు క్రేనులు, జేసిబి ల సహాయంతో లారీల్లో ఉన్న డ్రైవర్ శ్రీనివాస్ మృతదేహాన్ని బయటకు తీశారు . రోడ్డుపై నుండి లారీ లను తొలగించి వాహనాలను పంపించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ సచిన్ కుమార్ కి కూడా గాయాలు అయినట్లు తెలిపారు. గాయపడిన సచిన్ ను మంచిర్యాలలో ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించారు. మృతుడు శ్రీనివాస్ భార్య తాళ్లపల్లి విజయ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సురేష్ తెలిపారు.

## నేరడిగొండలో భార్యను చంపిన భర్త

**నేరడిగొండ జూన్ 26 సూర్య మేజర్ న్యూస్:**
మండల కేంద్రంలో భార్యాభర్త గొడవతో భర్త భార్యను గొంతు నలిమి చంపేశాడు. వివరాల ప్రకారం మండలంలోని దర్బ తండా గ్రామానికి చెందిన ఆడే నటరాజ్ కు గత కొన్ని సంవత్సరాల క్రితం మామడ మండలం గాదె పల్లి గ్రామం నుండి దర్భాతండ గ్రామస్తుడైన ఆడే నటరాజ్ కు పెండ్లి జరిగింది . అన్యోన్యంగా కాలం గడుస్తుండగా బుధవారం అర్ధరాత్రి భార్య భర్తల మధ్య గొడవ జరిగింది. క్షణికా వేశానికి గురైన ఆడే నటరాజ్ భార్య సుజాతను గొంతు నలిమి చంపినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. మృతురాలి కుటుంబీకులు



గురువారం ఉదయం జాతీయ రహదారిపై ఆందోళన దిగారు అడ్డువచ్చిన పోలీసులపై కూడా



తిరగబడ్డారు. మృతురాలికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. స్థలానికి ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్ చేరుకొని పరిశీలించి బాధిత కుటుంబాలతో మాట్లాడి ఆందోళన విరవింపజేశారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శి కి ఘన సన్మానం

**రామకృష్ణాపూర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్**
సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మన్‌ను రామకృష్ణాపూర్ లోని ఎస్ఆర్ఏ కార్యాలయంలో శాలువా కప్పి, మొక్కను అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు తన స్వీయ చిత్ర పట్టాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు



అడ్వకేట్ రాజలింగు మోతె మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ రామడుగు లక్ష్మణ్‌ను రెండోసారి జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవ ఎంపికపై హర్షం వ్యకం చేశారు. కార్యక్రమం లో అసోసియేషన్ సభ్యులు వేల్పుల వెంకటస్వామి, రమేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

#### డ్రగ్స్ మాదక దవ్యాలను నిర్మూలిద్దాం

## మెరుగైన సమాజాన్ని నిర్మిద్దాం

### - శ్రీరాంపూర్ ఎస్ ఐ సంతోష్

**శ్రీరాంపూర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:**
అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం జూన్ 26 – డ్రగ్స్ మాదక ద్రవ్యాల మహమ్మారిని సమాజము నుండి నిరోధించాలి అని గురువారం శ్రీరాంపూర్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అంతర్జాతీయ



మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శ్రీరాంపూర్ ఎస్ ఐ సంతోష్ మాట్లాడుతూ, సమాజంలో డ్రగ్స్, మాదక ద్రవ్యాలను సమూలముగా అరికట్టడం ద్వారా మెరుగైన సమాజాన్ని తయారు చేయడానికి అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు గంజాయి, అసాంఘిక చర్యలకు పాల్పడకుండా వారి ఆలోచన విధానమును మార్చడానికి అవకాశం ఉంటుందని తెలుపడం జరిగింది. ఇట్టి కార్యక్రములో శ్రీరాంపూర్ ఎస్ ఐ సంతోష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఐటిఐ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



#### జిల్లాకు వచ్చిన మంత్రులకు స్వాగతం

## పలికిన ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

**నేరడిగొండ జూన్ 26 సూర్య మేజర్ న్యూస్:**
అదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారి జిల్లాకు వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మంత్రులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.




#### టోల్ ప్లాజా వద్ద మంత్రులకు స్వాగతం

### బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్

**నేరడిగొండ జూన్ 26 సూర్య మేజర్ న్యూస్:**
అదిలాబాద్ జిల్లా మంత్రిగా జూపల్లి కృష్ణారావు గడ్డం వివేక్ వెంకటస్వామి ఇద్దరు మంత్రులకు మండలంలోని టోల్ ప్లాజా వద్ద బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ కాంగ్రెస్ నాయకులతో ఘన స్వాగతం పలికారు. మంత్రులకు శాలువాలతో సన్మానించారు అనంతరం ఆడె గజేందర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి తీసుకువెళ్లారు. ఈ స్వాగత ర్యాలీలో జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



సూర్య
www.suryaa.com



## ఘనంగా నారాయణ రావు కు సన్మానం



**శ్రీరాంపూర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:** జూన్ 30 వ తేదీన పదవి విరమణ పొందుతున్న ఆర్. నారాయణ రావు కార్పొరేట్ జనరల్ మేనేజర్ రీసెర్చ్, డెవలప్మెంట్ ను గురువారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సంస్థలో వివిధ హెూదాలలో 42 సంవత్సరాల 5 నెలల సుదీర్ఘ కాలం పనిచేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడిన నారాయణ రావు అభినందనీయులని, పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాష్టైశ్వర్యాలతో తులతూగాలని మనస్పూర్తిగా కోరారు. ఈ సందర్భంగా సంస్థకు వారు చేసిన కృషిని అందరూ గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓ2 జిఎం ఎన్ సత్యనారాయణ, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, ఆర్కె 7 గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవీ రెడ్డి, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ చిప్ప వెంకటేశ్వర్లు, ఆర్కె 5, 6 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, ఎస్ఆర్పి 1, 3 గ్రూప్ ఏజెంట్ రవి కుమార్, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, డీజీఎం పర్సనల్ అనిల్ కుమార్, డి వై సి ఎం ఓ డాక్టర్ పి రమేష్ బాబు, ప్రాజెక్టు ఇంజనీర్ రామకృష్ణా రావు, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, ఎస్టేట్స్ అధికారి శ్రీమతి వరలక్ష్మి గారు, ఎన్విరాన్మెంట్ అధికారి శ్రీ హనుమాన్ గౌడ్, స్ట్రాట అధికారులు కట్ట శ్రీధర్, అమర్నాథ్ రెడ్డి, అకౌంట్స్ అధికారి పద్మ, ఐటి ప్రోగ్రామర్ శ్రీనివాస్ వివిధ గనుల మేనేజర్లు గ్రూప్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం తీసుకొచ్చిన నిధులతో మీరు శిలాఫలకాలు ఏర్పాటు ఏమిటీ?

- బీఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రాజా రమేష్

**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్:** క్యాతనపల్లి మున్సిపాలిటీలో 14 వ వార్డు పోచమ్మ బస్తీలో గతంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ద్వారా పట్టణ ప్రగతి నిధుల నుండి 7 లక్షల నిధులను ఓపెన్ జిమ్ కు 6 లక్షల నిధులు చిల్డ్రన్ ప్లే ఈక్విప్మెంట్ నిర్మాణం కొరకు కేటాయించడం జరిగింది.గత 6 నెలల క్రితం 14వ వార్డులో ఓపెన్ జీమ్ బస్తీ వాసుల సమక్షంలో ప్రారంభించుకోవడం జరిగింది. అలాగే 2 నెలల క్రితం చిల్డ్రన్స్ ప్లే ఈక్విప్మెంట్ ని నిర్మించడం జరిగింది. డి ఎం ఎఫ్ టి నిధుల నుండి సలిగంటి శ్రీనివాస్ ఇంటి నుండి మాచర్ల గట్టయ్య ఇంటి వరకు 4 లక్షల 40 వేల రూపాయలతో 2 నెలల క్రితం సిసి రోడ్డు వేయడం జరిగినది. ఇట్టి పనులన్నీ పూర్తి అయ్యి గత కొన్ని నెలల నుండి బస్తీ వాసులు అందరూవినియోగించుకుంటున్నారు.

2025 జూన్ 25 రోజున కార్మిక శాఖ మంత్రి వివేక్ మీరు నిన్న కొత్తగా ప్రారంభించిన పనులు కేవలం 2 లక్షల ముప్పయి వేల రూపాయల నిధులతో 2 లక్షల తొంబయి తొమ్మిది వేల రూపాయల నిధులతో సీసీ డ్రైనేజీ పనులను ప్రారంభించారు.ఈ యొక్క నిధులు కూడా గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ద్వారా కేటాయించిన డి ఎం ఎఫ్ టి నిధులు మాత్రమే కానీ మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీరు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత క్యాతనపల్లి మున్సిపాలిటీకి నిధులను తీసుకురాకుండా గత ప్రభుత్వం తీసుకొచ్చిన నిధులకు మీరు శిలాఫలకాలు ఏర్పాటు చేసుకొని చేసే హార్భాటాలను ప్రజలు గమనిస్తున్నారని స్థానిక 14 వ వార్డు కౌన్సిలర్ గతంలో 5 సంవత్సరాలు వార్డ్ మెంబర్ గా 5 సంవత్సరాలు కౌన్సిలర్ గా ఉంటూ 14 వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రజల మన్నలను పొందినారు. ఇప్పటికైనా మంత్రి వివేక్ మున్సిపాలిటీ అభివృద్ధికి చిత్తశుద్ధితో ప్రత్యేక నిధులను తీసుకువచ్చి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి



చేయాలని, అధికారం కోసం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని ముఖ్యంగా దేశానికి అన్నం పెట్టే రైతులకు రైతు భరోసా ద్వారా ఎకరాకు 15 వేల రూపాయలను ఇస్తానని చెప్పి అధిక అధికారంలోకి వచ్చాక 15 వేల నుంచి 12000 గా చేసి రెండు దఫాలుగా రైతులను దగా చేసి రైతు భరోసాను ఎగ్గొట్టి తెలంగాణ రైతాంగాన్ని మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రాజా రమేష్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంబగోని సుదర్శన్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్, బడికల సంపత్,గడ్డం రాజు,పోగుల మల్లయ్య,రేవెల్లి ఓదెలు,జిలకర మహేష్, అలుగుల సత్తయ్య, ఎల్లబెల్లి మూర్తి, కొండ కుమార్, యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్,గాజులచంద్రకిరణ్,వేనంక శ్రీనివాస్,నందిపేట సదానందం, పైతారి ఓదెలు, కల్వల సతీష్,శివ,మణి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు మునీర్ మెమోరియల్ ఉచిత మెగా వైద్య శిబిరం



**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్:** కోల్ బెల్ట్ ప్రాంత సీనియర్ జర్నలిస్టు మునీర్ మెమోరియల్ ఉచిత మెగా వైద్య శిబిరం జూన్ 29 ఆదివారం రోజున రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆశీస్సులతో రామకృష్ణాపూర్ క్యాతనపల్లి మున్సిపాలిటీలోని అంగడి బజార్ దగ్గర గల సింగరేణి ఆర్ కె సి ఓ ఏ క్లబ్ లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు క్యాతనపల్లి మున్సిపల్ రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ పుల్లూరు సుధాకర్ తెలిపారు. రామకృష్ణ పూర్ లోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, సీనియర్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్, గాండ్ల సమ్మయ్య, నీలం శ్రీనివాస్ గౌడ్ల సహకారంతో కరీంనగర్లోని రెని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మంచిర్యాల మెడిలైఫ్ హాస్పిటల్ డాక్టర్స్చే ఉచితంగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి గురువారం రోజున రామకృష్ణపూర్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారని తెలిపారు, 29 ఆదివారం రోజున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు మెడికల్ క్యాంపు జరుగుతుందని ఇందులో ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్, కార్డియాలజీ, కార్డియో తోరసిక్ సర్జరీ, రోబోటిక్ సర్జరీ, పలమనాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్మెంట్, స్పైన్ సర్జరీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, గైనకాలజీ, మదర్ అండ్ చైల్డ్ కేర్, జనరల్ & లాప్రోస్కోపిక్ సర్జరీ, యూరాలజీ, జనరల్ మెడిసిన్ మొదలగు సూపర్ స్పెషాలిటీ డాక్టర్స్ చే పరీక్షలు నిర్వహించబడును తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఉచిత మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో రెని హాస్పిటల్ జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, మార్కెటింగ్ మేనేజర్ అభిలాష్ రెడ్డి, వసీముద్దీన్, శంకర్, పాషా, సారయ్య, రాజేందర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం

**కుంటాల, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:** కుంటాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ




కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు సాహెబ్ రావు బహుకరించిన వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వి. ముత్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు

**లక్షెట్టిపేట, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్** పట్టణంలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జి సాయికుమార్ పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగం




ప్రసాదించిన హక్కుల గురించి తెలుసుకొని బాధ్యతతో నడుచుకుంటూ సమాజంలో మంచి పౌరులుగా రాణించలన్నారు. అనంతరం గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఒకసారి డ్రగ్స్, గంజాయి కి అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మిరెడ్డి సత్తన్న, ఉపాధ్యక్షులు నలినీకాంత్, న్యాయవాదులు సురేందర్, రాజేశ్వరరావు, శ్రీధర్, పద్మ, శాతరాజు శివ, ప్రధాన ఉపాధ్యాయురాలు శైలజ అదనపు ఎస్ ఐ వై రామయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి

**సోన్, జూన్ 26 సూర్య మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థుల స్థాయిని గుర్తెరిగి బోధన చేస్తే విద్యా ప్రమాణాలు మెరుగవుతాయని మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్ అన్నారు.మండల స్థాయిలో అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులకు కడ్తాల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఒకరోజు అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కొరకు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, యోగ, ధ్యానం,జీవన నైపుణ్యాలు నైతిక విలువల గురించి విద్యార్థులకు బోధించాలని సూచించారు.పాఠశాలను పరిశుభ్రంగా,పచ్చదనంగా తీర్చిదిద్దుకొని అన్ని వసతులను కల్పించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యా శాఖకు సంబంధించిన వివిధ యాప్ ల గురించి వెబ్సైట్ల గురించి ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ దుర్గ వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్ఫర్మేషన్ సిస్టం కోఆర్డినేటర్ దుర్గ, సిఆర్పి అనసూయ పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**సోన్, జూన్ 26 సూర్య మేజర్ న్యూస్:** యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్ రెడ్డి అన్నారు. పోలీస్ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు సోన్ మండల కేంద్రంలో గురువారం ప్రభుత్వ హైస్కూల్ పిల్లల ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాన్ని ర్యాలీగా నిర్వహించారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకోకూడదని, విద్యార్థులచే మానవహారంగా, ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలందరికీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విటల్ , రాజ్ కుమార్ , కీర్తన, సంధ్య , హైస్కూల్ ఉపాధ్యాయులు , యువత , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమికొడదాం

### - డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్తడాక్టర్ కాంపల్లి శంకర్- కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకుల చేత ప్రతిజ్ఞ.

**బెల్లంపల్లి, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:**

ప్రపంచ మానవాళిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలు అనే మహమ్మారిని తరిమికొడదామని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం–2025ని పురస్కరించుకొని గురువారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మదకద్రవ్యాలను తరిమికొడదాం అంటూ ప్రతిజ్ఞ చేశారు.

### మత్తుతో జీవితాలను చిత్తు చేసుకోవద్దు

ఊర్లకు ఊర్లను.. కుటుంబాలకు కుటుంబాలను నాశనం చేస్తున్న మాదకద్రవ్యాలను వినియోగించడం నేరమని ప్రిన్సిపాల్ అన్నారు. క్షణికమైన మత్తు కోసం జీవితాలను చిత్తు చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతమైన భవిష్యత్తును పొందాలని పిలుపునిచ్చారు. అధ్యాపకులు విద్యార్థులకు మంచి విద్య నేర్పించడంతోపాటు వారి భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ వైస్ ప్రిన్సిపల్ మేడ తిరుపతి  అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారనీ యాంటీ నార్కోటిక్ డ్రగ్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ బొంకూరి తెలిపారు.

## ఘనంగా ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి

**వాంకిడి జూన్ 26,సూర్య మేజర్ న్యూస్** : మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహారలో గురువారం ఛత్రపతి సాహు మహరాజ్ 151వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ అసమానత. అస్పృస్యత రాజ్యం ఏలుతున్న రోజుల్లోనే అతని రాజ్యమైన కోల్హాపూర్ సంస్థానంలో మొట్టమొదటి సారిగా రిజర్వేషన్ వ్యవస్థకు ప్రవేశ పెట్టారని అన్నారు. కుల, మతాలకు అతీతంగా పరిపాలించిన సాహూ మహారాజ్ అంబేద్కర్ ఉన్నత విదేశి చుదువులకు సంపూర్ణ సహకారం అందించి ప్రోత్సహించిన గొప్ప రాజు అని కొనియాడారు. విప్లవాత్మకమైన ఆలోచనలతో నిమ్న జాతీయులకు ఎంతో మేలు జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహెూల్కర్. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, కార్యదర్శి విజయ్ ఉప్రె. ఎస్ ఎస్ డి జిల్లా ఇంచార్జీ దుర్గం సందీప్. గౌరవ అధ్యక్షుడు జైరాం ఉప్రె, నాయకులు దుర్గం సునిల్. శ్యాంరావుదొండు, రాజేశ్వర్. గోపినాథ్. విలాస్. హంసరాజ్, రోషన్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులను సకాలంలో అందించాలి

**కెరమెరి ,సూర్య మేజర్ న్యూస్:** రైతులకు ఎరువులను సకాలంలో అందించాలని మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ అన్నారు గురువారం వ్యవసాయ అధికారులకు విజ్ఞప్తి చేశారు కొందరు వ్యాపారస్తులు కావాలని ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తూ అధిక ధరలతో అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. కెరమేరి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారు గత రెండు రోజులుగా యూరియాని పంపిణీ చేస్తున్నారు. గోయగాం గ్రామానికి చెందిన యువ రైతులు గత వారం పది రోజుల నుంచి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. కానీ సిబ్బంది తమకు తెలిసిన వారికి అధిక మొత్తంలో యూరియాను పంపిణీ చేస్తూ తమను గంటల తరబడి లైన్లో ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియాని పక్కదారి పట్టించకుండా చూడాలని కోరుతున్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**కెరమెరి సూర్య మేజర్ న్యూస్**

చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని సిఐ సత్యనారాయణ అన్నారు  గురువారం మండలంలోని మోడీ కేజీబీవీ పాఠశాలలో  మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్ మత్తులో నేడు యువత అనేక నేరాలు చేస్తున్నారని తెలిపారు.మాదక ద్రవ్యాల సేవనం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా కెరమెరి మండలంలో గంజాయి సాగు చేస్తున్నారని సాంగ్వి గోయగం గ్రామాల్లో కేసులు సైతం నమోదు చేశామన్నారు గంజాయి సేవించడం వల్ల మన శరీరంలో నాడీ వ్యవస్థ పై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు దాంతో వ్యాధుల బారినపడి అనారోగ్యానికి గురవుతారు అన్నారు గంజాయి మొక్కలు ఒకటి పెంచిన 100 పెంచిన కేసులకు గురవుతారన్నారు  పోక్సో చట్టం, పై  విద్యార్థులకు అవగాహన కల్పించారు.సమాజంలో నేరాలను అదుపు చేయడానికి పోలీస్ శాఖ శ్రమిస్తోందని అన్నారు.ఇందుకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుకర్ పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా పై జిల్లా బాస్ సీరియస్

### - నిందితుడైన కానిస్టేబుల్ హరిదాస్ ను పోలీస్ విధుల నుండి డిస్మిస్
### - నిందితుడిపై మూడు మానవ అక్రమ రవాణా కేసులు నమోదు
### - నిందితుడు 2022 సం. నుండి పోలీస్ విధులకు గైర్హాజరు



**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ మానవ అక్రమ రవాణా కేసులో నిందితుడైన కామేరి హరిదాస్ ను పోలీస్ విధుల నుండి డిస్మిస్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. నిందితుడిపై ఇప్పటికి మూడు మానవ అక్రమ రవాణా కేసులు నమోదైనట్లు ఎస్పీ తెలిపారు. మొదటి కేసు 2019లో తిర్యానిలో ఒక గిరిజన మహిళను మధ్యప్రదేశ్ కు అమ్మిన కేసులో ఏ3 గా ఉన్నాడు, రెండవ కేసు: 2025 లో ఆదివాసి మహిళను ఇద్దరి మధ్యవర్తులతో మధ్యప్రదేశ్ కి అమ్మాడు, ఇట్టి కేసు లో 9 మంది నిందితులలో ఏ5 గా ఉన్నాడు. మూడవ కేసు 11జూన్ 2025 బాధిత మహిళ తండ్రి ఇచ్చిన ఉమెన్ మిస్సింగ్ ఫిర్యాదు ప్రకారం, కేసు నమోదు చేసి ఆధార్ కార్డ్ అప్డేట్ మరియు ఇతర విషయాలలో దర్యాప్తు చేయగా బాధితురాలు మధ్యప్రదేశ్ లో ఉన్నట్లు గుర్తించి అక్కడికి పోలీసు బృందాన్ని పంపగా, బాధిత మహిళ ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం నిందితుడి ని గుర్తించగా, ఇట్టి కేసులో మొత్తం నలుగురు నిందితులలో ఏ1 గా ఉన్నాడు. నిందితున్ని తేదీ: 16/06/2025 న ఆసిఫాబాద్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

### నిందితుడి వివరాలు ..

కామెరి హరిదాస్ న్యూ రాజంపేట ఆసిఫాబాద్ నిందితుడి పోలీస్ సర్వీస్ వివరాలు1989 పోలీస్ కానిస్టేబుల్ బ్యాచ్, 2019లో తిర్యాని కేసు అనంతరం సస్పెండ్, 2020 లో చింతల మానేపల్లి పోలీస్ స్టేషన్ లో విధుల్లో చేరిక, 2022 నుండి 15జూన్ 2025 వరకు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు. 2022 నుండి పోలీస్ శాఖ విధుల్లో గైర్హాజరు ఉండి పై మూడు మానవ అక్రమ రవాణా కేసుల్లో నిందితుడిగా ఉన్న కానిస్టేబుల్ హరిదాస్ ను పోలీస్ విధుల నుండి శాశ్వతంగా తొలగించినట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు.

## 108 అంబులెన్స్ లో ప్రసవం

**వాంకిడి జూన్ 24,సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని ఇందాని గ్రామానికి చెందిన ఎన్ అనిత అనే మహిళ మంగళవారం రాత్రి 108 వాహనంలో ఆడ బిడ్డకు జన్మనిచ్చినట్లు ఈఎంటి ఎనగంటి ప్రవీణ్, పైలట్ సాయి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం రాత్రి 1.22 గంటలకు అనితకు పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది మహిళను వాంకిడి ఆసుపత్రికి తరలించే క్రమంలో పురిటి నొప్పులు ఎక్కువ అవ్వడంతో అంబులెన్సు మార్గ మధ్యలో నిలిపి ప్రసవం జరిపించారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని. వారిని వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు సిబ్బంది పేర్కొన్నారు.

## అంగీకార సమస్యలపై ఆదేశాలు వచ్చేలా ఒత్తిడి తేవాలి

### - సిఐటియు నాయకులు
### తుమ్మల రాజారెడ్డి, మందా నరసింహా రావు

**మందమర్రి, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్.**

గుర్తింపు సంఘంతో గత స్ట్రక్చరల్ మీటింగ్ లో జరిగిన అంగీకార సమస్యలపై సింగరేణి యాజమాన్యంతో ఆదేశాలు వచ్చేలా ఒత్తిడి తేవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మందా నరసింహా రావు లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైరెక్టర్ (పా) తో గత సంవత్సరం గుర్తింపు సంఘంతో జరిగిన స్ట్రక్చరల్ సమావేశంలో పలు అంశాలపై అంగీకారం కుదిరిందని, మరికొన్ని అంశాలపై చైర్మన్ వద్ద జరిగిన స్ట్రక్చర్ మీటింగ్ లోను అంగీకారం తెలిపినట్లు చెప్పిన ఏఐటీయుసీ నాయకులు వాటన్నింటిపై ఈ స్ట్రక్చర్ సమావేశంలో ఆదేశాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సొంతింటి కల, మారుపేర్లు విజిలెన్స్ పెండింగ్ అంశాలు, అలవెన్ల్లపై ఐటి మాఫీ వంటి కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై, పలు క్యాడర్ స్కీముల మార్పులు, కొలిండియాలో లేని 11 రకాల అలవెన్సులు, సింగరేణి క్యాంటీన్లలో పెరిగిన ధరలకు అనుగుణంగా సరుకుల రేట్లు పెంచి యాజమాన్యమే నడిపించడం, ఈపీ ఆపరేటర్లకు టైం బాండ్ ప్రమోషన్లు, మైనింగ్ స్టాప్ ట్రేడ్స్ మెన్స్ ఈపీ ఆపరేటర్లకు మెడికల్ అన్ ఫిట్ అయినప్పుడు సర్ఫేస్లో అదే డిసిగ్నేషన్ పై ఉద్యోగం కల్పించడం, ట్రేడ్స్ మెన్ లకు జ్యూరిడిక్షన్ అమలు చేయడం, కార్మికులు సామాన్లు భద్రపరచుకునేందుకు సేఫ్టీ లాకర్ల ఏర్పాటు వంటి సమస్యలపై ఇప్పటివరకు ఎలాంటి సర్క్యులర్ ఇవ్వలేదని వీటిపై ఈ సమావేశంలో యాజమాన్యాన్ని ఒప్పించి వెంటనే సర్క్యులర్లను ఇప్పించాలని, లేని పక్షంలో కార్మికులలో బంగపాటు తప్పదని, కోల్ ఇండియాలో పెరిగి అమలవుతున్న టిఏ, డిఏ లను సింగరేణిలోనూ అమలు చేయడం, ఆగిన మెడికల్ బోర్డు పునరుద్ధరణ, ముఖ్యంగా నైనీ బ్లాక్ కు సింగరేణి నుండి ఎవరు వెళ్లడానికి ఆసక్తి చూపకపోతే జూనియర్లను పంపిస్తామని ఇబ్బందులకు గురి చేయడం మానుకొని ప్రత్యేక నోటిఫికేషన్ ఇచ్చి రిక్రూట్ చేసుకునేలా చూడాలని, లాభాల వాటాను ప్రతి సంవత్సరం జూలైలో ఇచ్చేలా అగ్రిమెంట్లు చేసుకోవాలని, నూతనంగా తీసుకువచ్చిన ట్రాన్స్ఫర్ పాలసీలలో పలు సవరణలు చేయాలని, ప్రస్తుత ధరలకు అనుగుణంగా నిమ్స్ టారిఫ్ రేట్లు పెంచాలని, కార్మికులకు సింగరేణి ఆసుపత్రులలో మందుల కొరత లేకుండా చూడాలని, కంపెనీ అవసరాల నిమిత్తం సర్ఫేస్ లో పెట్టుకోమని బోర్డు వేసినప్పుడు, సర్ఫేస్ లో పెట్టుకున్న కార్మికులకు బేసిక్ తగ్గించే విధానాన్ని ఆపు చేయడం వంటి డిమాండ్లపై చర్చించాలని వారు డిమాండ్ చేసారు.

## వచ్చే స్థానిక సంస్థల్లో సర్పంచ్‌గా పోటీ చేస్తా-కన్నం శంకర్ యువ నాయకుడు పుస్పూర్


**లోకేశ్వరం,జూన్ 26,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పుష్పూరు గ్రామానికి చెందిన కన్నం శంకర్ గురువారం తన గ్రామంలో ఉన్న గ్రామ వీడిసి సభ్యులతో కలిసి చెప్పడం జరిగింది చెప్పడం జరిగింది. ఎస్సీ రిజర్వేషన్ వచ్చినా రాకపోయినా జనరల్గా సర్పంచ్‌గా పోటీ చేస్తా సాక్షాత్తు మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో మేము మా గ్రామ అభివృద్ధి బాటలో నడుస్తా కనుక, ఈసారి జరిగే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ఇండిపెండెంట్గా పోటీ చేయడం జరుగుతుంది ముఖ్యంగా మా గ్రామ మాజీ సర్పంచ్ గారికి మరియు ఎంపిటిసికి, అలాగే విడిసి పెద్దమనుషులకు గ్రామ పెద్దలకు వార్డు మెంబర్లకు గ్రామ పంచలకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, గ్రామ ప్రజలందరూ ఈసారి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్న  శంకర్.

## బిఎస్ఐ, అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**వాంకిడి జూన్ 26,సూర్య మేజర్ న్యూస్:** భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం నూతన మండల కార్యవర్గాన్ని గురువారం జేత్వాన్ బుద్ధ విహార్ లో ఎన్నుకున్నారు. ఆధ్యక్ష, కార్యదర్శులుగా దుర్గం దుర్గాజీ, ఉప్రె విజయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమాజ్ అధ్యక్షులుగా శ్యాంరావు లహుజీ దుర్గె. రాజేశ్వర్ ఉప్రెలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ జూలై 10 నుంచి ప్రారంభమయ్యే వర్షవాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిద సంఘాల నాయకులు పాల్గొన్నారు.





ఒక్క క్షణపు మత్తు – జీవితకాలమైన కలల్ని నాశనం చేస్తుంది
అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కానిస్టేబుల్ రాసిన కవిత్వం

మత్తు కొరకు గమ్మత్తుగా..
డ్రగ్స్ వాడితే జీవితం అయితది చిత్తుచిత్తుగా....
మాదకద్రవ్యాలు వాడితే పోతాయి ప్రాణాలు..
అవి జీవితాన్ని చిత్తుబొత్తు చేసే సిలుంబట్టిన నాణాలు..
మత్తు తీస్తుంది ప్రాణం..
ఓ యువత ఎంచుకో నీ జీవిత గమనం..
ఓ రైతన్న గంజాయి పండిస్తూ సమాజాన్ని చేయకు నిర్లక్ష్యం...
ఓ యువత దేశ భవిష్యత్తు నీ చేతిలో ఉంది సాధించు నీ లక్ష్యం...
వృధా చేయకు ద్రవ్యం...
ఇకనైనా వీడనాడు మాదకద్రవ్యం..
లేదంటే నీ తనువులో తరిగిపోతది రక్తద్రవ్యం...
ప్రాణం పోసిన తల్లిదండ్రులను మరవకు..
ప్రాణం తీసే గంజాయిని మరువు...

బత్తిని కార్తిక్
పోలీస్ కానిస్టేబుల్
ఆసిఫాబాద్ జిల్లా